నవభూమి
కరీంనగర్
అనుబంధం
19 సెప్టెంబర్,2024 గురువారం పేజీలు:3
www.epaper.navabhoomi.in



## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన





# అస్థిత్వ పోరాటానికి ప్రతీక..తెలంగాణ

**కరీంనగర్, –నవభూమి:** 'తెలంగాణ రాష్ట్రం భౌగోళిక స్వరూపం మాత్రమే కాదు. ఇది ఒక అస్తిత్వ పోరాటానికి ప్రతీక. తెలంగాణ ప్రాంతంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం దశాబ్దాలుగా పోరాటాలు కొనసాగాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుంచి మిలియన్ మార్చ్ వరకు అనేక ఉద్యమాలు ఇక్కడ ఊపిరిపోసుకున్నాయి. మలి దశ తెలంగాణ పోరాటం కొత్త పుంతలు తొక్కి, మరింత సమర్థవంతంగా ప్రజల మదిలోకి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం వేగంగా వెళ్లింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు జూన్ 2, 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రకటించింది. భారత భౌగోళిక చిత్రపటంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంత్రి, అధికారులు నగరంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం నివాళులర్పించారు. అనంతరం పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ సెప్టెంబరు 17, 1948 సంవత్సరంలో తెలంగాణ ప్రాంతం నిజాం చెర నుంచి విముక్తి పొంది, అఖండ భారత్‌లో విలీనమైందన్నారు. ఇంతటి ప్రాముఖ్యం ఉన్నన సెప్టెంబరు 17న 'తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవం' నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఆనాడు పోరాటంలో పాల్గొన్న మహానుభావులందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని చెప్పారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్తగా తమ ప్రభుత్వం కొలువుదీరిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజాపాలన, పారదర్శక పాలన సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలననేదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దార్శనిక పాలనలో అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తున్నామన్నారు. అనతికాలంలోనే సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నామ చెప్పారు.పేదల కోసమే ఆరు గ్యారంటీలు పేదలు, నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికలకు ముందు ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. వాటిని నిక్కచ్చిగా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. ప్రతి పేదవాడికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో, ప్రజాపాలన కార్యక్రమం చేపట్టి దరఖాస్తులు స్వీకరించామని చెప్పారు. డిసెంబర్ 28 నుంచి ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లాలో 12,95,381 దరఖాస్తులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ ఆడబిడ్డలకు రాష్ట్ర నలుమూలలకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించడానికి అవకాశం కల్పించామన్నారు. జిల్లాలో 15 డిసెంబరు 2023 నుంచి సెప్టెంబరు 12 వరకు 1.99 కోట్ల మంది మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 79.9 కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం రాష్ట్రంలో నిరుపేదలు సైతం కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి ఖరీదైన వైద్యాన్ని పొందాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. కొత్తగా 163 చికిత్సలను ఈ పథకంలో చేర్చామన్నారు. మొత్తం 1,837 చికిత్సలకు 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందుతోందని, ఈ పథకంతో మన జిల్లాలో 15,302 మంది పేదలకు ఉచిత చికిత్స అందించామన్నారు. 500 రూపాయలకే వంట గ్యాస్ అందిస్తున్నామని, ఈ పథకంతో జిల్లాలోని 1.43 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు.



ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం 10.53 కోట్ల రూపాయల సబ్సిడీ అందజేసిందని తెలిపారు. 200 యూనిట్ల కంటే విద్యుత్ వాడే వారికి ఉచితంగా విద్యుత్ అందజేస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1.62 లక్షల కుటుంబాలకు ఈ పథకంతో లబ్ధి చేకూరుతోందన్నారు. పేద, బడుగు వర్గాల సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో నూతన గృహ నిర్మాణ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇళ్ల చొప్పున నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.రుణమాఫీ ద్వారా జిల్లాలో 71,109 మంది రైతులకు లబ్ధి తమ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు రెండు లక్షల రూపాయల వరకు రైతుల రుణాలను మాఫీ చేశామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. జిల్లాలో 71,109 మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ కింద 546.36 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున అందించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గతంలో అమలు జరిగిన రైతు బంధు పథకం కింద ఎకరాకు సంవత్సరానికి 10 వేల రూపాయలు మాత్రమే చెల్లించారన్నారు. ప్రభుత్వం విధి విధానాలు రూపొందించి త్వరలో రైతు భరోసా పథకం అమలు చేయబోతుందని చెప్పారు. రాష్ట్రంలో సన్నరకం వరి ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ఈ సంవత్సరం నుంచి పంటల బీమా రైతులకు పంటలబీమా పథకం వర్తింపజేయడానికి ఈ సంవత్సరం నుంచి ఫసల్ బీమా యోజన పథకంలో చేరాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ పథకం కింద రైతుల తరఫున బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. వ్యవసాయ, రైతు సంక్షేమానికి ప్రభుత్వం తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. అంగన్‌వాడీలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నామని, ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకూ నాణ్యమైన విద్యాబోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు మిషన్ మోడ్ లో చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. పాఠశాలలు తెరిచిన రోజునే పిల్లలందరికీ యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు అందజేశామని, అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు.ఫ ప్రతి నియోజకవర్గంఓ ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మించబోతున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం, సూచనలు అందిస్తున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు, అన్ని వర్గాల ప్రజలకు మంత్రి శ్రీధర్‌బాబు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ అభిషేక్ మోహంతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్‌యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, మేయర్ సునీల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారాజ్యంగా వాణిజ్య భవన నిర్మాణాలు



**కరీంనగర్ –నవభూమి:** కరీంనగర్‌లో రోజురోజుకు పెరుగుతున్న జనాభా, వాహనాలకు తగ్గట్లుగా రహదారులు పెరగడంలేదు..ఉన్న రోడ్ల మీదనే రాకపోకలు సాగిస్తున్నారు. నివాసిత, వాణిజ్య అవసరాల భవన నిర్మాణాల విషయంలో కొందరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటంతో దారుల విస్తీర్ణం తగ్గుతోంది. భవిష్యత్తు అవసరాలు, రద్దీని పరిగణనలోకి తీసుకొని నూతన భవనాలు నిర్మించుకోవాల్సి ఉండగా.. ఎవరికి వారు దాటేసే ధోరణి అవలంబించారు. ఇంచు కూడా స్థలం వదలకుండా ప్రతి ఒక్కరూ రోడ్డు మీదకు చొచ్చుకొచ్చి నిర్మాణ పనులు చేస్తున్నారు.అటకెక్కిన నిబంధనలు వాణిజ్య భవన అనుమతి తీసుకుంటే కచ్చితంగా సిల్ట్ ఫ్లోర్‌ను పార్కింగ్ కోసం వదలాలి.అక్యుపెన్సీ సర్టిఫికెట్(ఓసీ) పొందాలి.నివాసిత, ఇతర అవసరాల భవనాలకు సెట్‌బ్యాక్ తప్పనిసరి.40 అడుగుల రహదారిలో 10 ఫీట్లు, 40–60 అడుగులకు అయితే 13.50 ఫీట్లు, 60–80 అడుగులకు అయితే 18 ఫీట్లు, 80 అడుగులకు 20ఫీట్లు సెట్‌బ్యాక్ ఉండాలి.దుకాణాల కోసం షెట్టర్లు నిర్మిస్తే ప్లాన్‌లో సూచించిన విధంగా సెట్‌బ్యాక్, పది వాహనాల పార్కింగ్ స్థలం ఉండాలి. అగ్నిమాపక వాహనం సాఫీగా వెళ్లే విధంగా రహదారి ఉండాలి.నిబంధనలు పరిశీలిస్తే రెండేళ్లుగా నిర్మించిన భవనాలన్నీ ఉల్లంఘించినట్లుగానే తెలుస్తోంది.స్వాధీనత ధ్రువపత్రం ఉందా? కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో భవన నిర్మాణ సమయంలో అనుమతి పొందిన నక్ష(ప్లాన్)కు విరుద్ధంగా నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నారు. బహుళ అంతస్తులు, నివాసిత, వాణిజ్య భవనాలపై ఫిర్యాదులు వస్తుండగా కనీస పట్టింపు లేకుండా పోతుంది. పార్కింగ్ కోసం వదిలిన సెల్లార్లు ఇతర అవసరాలకు వాడుతున్నారు. పైగా స్వాధీనత ధ్రువపత్రం(అక్యుపెన్సీ సర్టిఫికెట్) తీసుకోకుండానే వ్యాపారాలు సాగిస్తున్నారు.రహదారులపైనే..రూ.కోట్లు ఖర్చు చేసి నగరంలో రహదారులు వెడల్పు చేసి ఆధునికీకరించారు. కొత్తగా నివాసితం పేరుతో వాణిజ్య భవనాలు నిర్మించుకున్నారు. ప్రధానంగా హోటళ్లు, టిఫిన్‌సెంటర్లు, కల్యాణ మండపాలు, అతిథిగృహాలు, దుకాణాలు, ఆసుపత్రులు వంటివి ఏర్పాటు చేయగా వీటి ఎదుట దర్జాగా వాహనాలు నిలుపుతుండటంతో రాకపోకలు సాగించే వారికి ఇబ్బందులు వస్తున్నాయి. భవనాల నిర్మాణ సమయంలో పట్టణ ప్రణాళిక అధికారులు పరిశీలించకపోవడం, పూర్తయిన తర్వాత కనీసం సెట్‌బ్యాక్, పార్కింగ్ ఎక్కడ ఉందనే విషయాన్ని తనిఖీ చేయడం లేదు. ఇంకేముంది అందరికీ 'బజారు' పార్కింగ్‌గా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## సర్వేకు ఎదురుచూపులు

**పెద్దపల్లి : –నవభూమి:** భూ కొలతలు, హద్దులు నిర్ణయించడంలో సర్వేయర్ల పాత్ర కీలకం.ఆయా మండల తహసీల్దార్ కార్యాలయాలతోపాటు జిల్లా భూ కొలతలు, రికార్డుల శాఖలోనూ వీరు విధులు నిర్వహించాల్సి ఉంటుంది.. క్షేత్రస్థాయి అవసరాలకు తగ్గట్లు వీరి నియామకం లేకపోవడంతో సర్వేల కోసం దరఖాస్తు చేసుకుని పలువురు ఎదురు చూస్తున్నారు. నాలుగు జిల్లాల్లో 14,287 సర్వే దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తుంది.టీఎస్‌పీఎస్సీ ద్వారా 2018లో 150 మంది సర్వేయర్ల వరకు నియామకం చేపట్టారు. వీరిని తహసీల్దార్ కార్యాలయాలతోపాటు భూ సర్వే కార్యాలయాల్లోనూ కేటాయించారు. వీరిలో పలువురు వేరే ఉద్యోగాలకు వెళ్లిపోయారు. దీంతో భూముల సర్వేకు దరఖాస్తు చేసుకున్నా పట్టించుకునేవారు ఉండటం లేదు. సాధారణంగా ఆస్తుల పంపకాల సమయంలో హద్దుల నిర్ణయానికి, పక్క పక్క భూముల యజమానుల మధ్య హద్దుల గొడవ తలెత్తినప్పుడు, భూ క్రయ విక్రయాల సమయంలో సర్వేకు దరఖాస్తు చేసుకుంటారు. సర్వేయర్లు రాక, సర్వే జరగక వివాదాలు అలాగే కొనసాగుతున్నాయి. దీనిపై పెద్దపల్లి జిల్లా భూమి, కొలతలు, రికార్డుల నిర్వహణ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసులును 'ఈనాడు' సంప్రదించగా.. సర్వేయర్ల కొరత ఉండటంతో భూ సర్వేలు ఆలస్యమవుతున్నాయన్నారు. ప్రభుత్వం నియామకం చేపడితే పనులు వేగంగా పూర్తవుతాయని తెలిపారు.భూమికి సంబంధించిన సరిహద్దులు నిర్ణయించాలని ఆయా మీ సేవ కార్యాలయాల నుంచి సంబంధిత తహసీల్దార్ల వద్దకు దరఖాస్తులు వెళ్తే.. పౌరసేవల పట్టిక ప్రకారం ఏళ్లకు ఏళ్లు పెండింగ్‌లో ఉంటున్నాయి.

## త్యాగాల ఫలితం...

# అభివృద్ధి లక్ష్యం



**సిరిసిల్ల –నవభూమి:** యోధుల స్ఫూర్తితో ముందుకెళు_న్నాంస్వరాష్ట్రంలో అన్ని రంగాల్లో పురోగమిద్దాం ప్రజాపాలన దినోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రసంగిస్తున్న విప్ ఆది శ్రీనివాస్ హైదరాబాద్ సంస్థానం సువిశాల భారతదేశంలో విలీనమై 77వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నామని, ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం తెలంగాణలో ఆనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచిపోతాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. అంతకు ముందు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆనాటి యోధుల త్యాగాలను తలచుకోవడం మనందరి బాధ్యత అని చెప్పారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నడుస్తుందన్నారు.జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రుణమాఫీతో రైతుల్లో ఆనందం రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేసి ప్రభుత్వం రైతుల కళ్లలో ఆనందం చూసిందని విప్ శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో 43,892 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.346.85 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఆధార్, బ్యాంకు ఖాతాల్లో తప్పులు దొర్లిన వారికి సైతం త్వరలోనే రుణమాఫీ చేస్తామని తెలిపారు. రైతు భరోసాను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం విధివిధానాలు తయారు చేస్తుందన్నారు.ఒక్కొక్కటిగా అమలు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆరు గ్యారంటీల్లో రెండింటిని అమలు చేసి చరిత్ర సృష్టించామని విప్ పేర్కొన్నారు. తొలి ప్రాధాన్యతగా ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. దీనిలో ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1.30 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణంతో రూ.51.80 కోట్లు లబ్ధిపొందినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిధిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు పేర్కొన్నారు. దీనిలో జిల్లాలో 10,622 మంది చికిత్స చేయించుకున్నారని తెలిపారు. మహిళలకు రూ.500లకే వంట గ్యాస్ సిలిండరు, గృహజ్యోతి పథకాల ద్వారా లబ్ధి పొందుతున్నవారి వివరాలను వెల్లడించారు.విద్యా వ్యవస్థలో మార్పులు ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగుపరిచేందుకు రాష్ట్రంలో విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. అంగన్‌వాడీలను ఫ్రీ ప్రైమరీలుగా



మార్చనున్నట్లు వెల్లడించారు. ప్రాథమిక పాఠశాలల మొదలు విశ్వవిద్యాలయాల వరకు నాణ్యమైన విద్యాబోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనను మిషన్ మోడ్‌లో తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాలను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. దీనికోసం ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలాన్ని సేకరిస్తున్నామన్నారు. అనంతరం ముగ్గురికి కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. పరిశ్రమలశాఖ నుంచి 53 మంది లబ్ధిదారులకు వివిధ పథకాల కింద మంజూరైన నిధులకు చెక్కులు అందజేశారు. దీనికి ముందుగా పట్టణంలోని అమవీరుల స్తూపం వద్ద కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

**సిరిసిల్ల–నవభూమి:** పజల అకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం సెప్టెంబరు 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. 1948 సెప్టెంబరు 17న భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వాతంత్ర్య భారతావనిలో అరవై ఏళ్లుగా స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందని అది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రజాపా లన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని అవిష్క రించారు. అంతకు ముందు సిరిసిల్లలోని చేనేత చౌక్‌లో ఉన్నా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అది శ్రీనివాస్ పాటు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్‌లు నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయ డం ప్రారంభించిందని అన్నారు. ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారంటీలను 48 గంటల్లోనే ప్రభుత్వం అమలు ప్రా రంభించి చరిత్ర సృష్టించిందని అన్నారు. అడబిడ్డలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి పథకంలో అర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని అన్నారు. మహాలక్ష్మి పథకంలో రూ 500లకే వంట గ్యాస్ ఇవ్వాలన్న అలోచనతో ఈ యేడాది ఫిబ్రవరి 27న ప్రారంభించడం జరిగిందని అ న్నారు. ఆరోగ్య శ్రీ చికిత్సను రూ.5 లక్షల నుంచి రూ 10 లక్షలకు పెంచామన్నారు. గృహజ్యోతి పథకంతో పేదలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గిందన్నారు.

